# కొత్త పెన్ను

దామోజీపురపు దుర్గాప్రసాదరావు

ఆరోజు ఆదివారం బడిలేదు. నాకేమీతోచటంలేదు. వీధివరండాలో అటూయిటూ పచార్లుచేస్తున్నాను. ఇంతలోనే పూర్తిచేయవలసిన సైన్సునోట్సుసంగతి జ్ఞాపకం వచ్చింది. అది రాయకపోతే, అనవసరంగా సైన్సుమేష్టారి పేముబెత్తానికి పనికలుగుతుంది. అదికాస్తారాసి, పీడవదిలించుకుందామని పెన్నుకోసం డ్రాయరువద్దకు వెళ్లాను. డ్రాయరులోకి చెయ్యిపోనిచ్చాను.

పెన్ను చేతికితగలలేదు, ఖంగారెత్తిపోయింది, చెయ్యిఇంకా లోపలికిపోనిచ్చాను. కనబడలేదు...... కొంపదీసి పోయిందేమో!..... అమ్మో! అదిపోతే యింకేమన్నావుందా? మొన్ననే కొనిచ్చారు నాన్నగారు. పోయిందని తెలుస్తే నన్ను నిలువునాచీరేస్తారు. నాకు దడ ఎక్కువయింది, డ్రాయరంతా వెతికాను. ఇల్లంతా వెతికాను. పుస్తకాలన్నీ చిందరవందర చేసేశాను. అబ్బే! కనబడతేగా! ఆ! వెధవగోపీగాడే తీసివుంటాడని వాడిదగ్గిరికెళ్లి వాణ్ణిదబాయించాను. వాడూ తియ్యలేదు.

ఇకపోయిందని నిశ్చయించుకున్నాను. ఇప్పుడు ఏంచెయ్యాలి? అలాటిపెన్నేఒకటి ఎవరికితెలియకుండాకొనాలి కొనకపోతే! నాన్నగారు బతకనివ్వరు. రేపుసైన్సునోట్సురాయపోతే స్కూల్లోమేష్టారిచేత దెబ్బలుతప్పవు. ఎలాగరా భగవంతుడా అనుకుంటున్నాను. కొత్తపెన్ను కొనేందుకు డబ్బుకావాలి మూడురూపాయలు వుంటేకాని అలాటిపెన్నురాదు. ఇంట్లో అడిగితేకానీకూడా యివ్వరు. ఏంచేయాలో తెలియక ఆలోచిస్తుకూచున్నాను. ఆ! జ్ఞాపకంవచ్చింది ఎన్నోరోజులబట్టీ, ఎవరికీ తెలియకుండా జాగ్రత్తగా డబ్బీలోదాచుకుంటున్న

## "తెలుసుకో త్యాగరాజార్చిత...."

కున్నాం. అస్తమానం అదేపనిగా సాధన చేసేసరికి రెండవరోజుకే మాకా పాట కంఠతా వచ్చింది.

మా అమ్మ మమ్మల్ని రోజూ ప్రొద్దున్నే లేపి మేము ముఖం కడుక్కుని వచ్చేదాకా కొంతపని చేసుకుని, తరవాత మాకు నీళ్లుపోసి, తల దువ్వి జడవేసి అన్నం పెట్టిగాని ఇంకోపని ముట్టుకునేదికాదు. ఒకరోజున రోజూలాగే లేపి "ముఖం కడుక్కోండి నీళ్లుపోస్తాను కాగిపోయినాయి" అని చెప్పి తనపని చేసుకుంటోంది. మేము లేచివచ్చి దొడ్లో నీళ్ళపొయ్యివద్ద కూర్చున్నాము. గండికోటవారి ఇంటికి మా ఇంటికి మధ్య గోడ పడిపోవటంవల్ల వారింట్లో ఎవరు తిరుగుతున్నా మాకు కనిపిస్తారు. వారి కోడలు దొడ్లో పనిచేసుకుంటూవుంది. ఆమెను చూడగానే మా అమ్మ ముఖం కడుక్కోమన్నా కడుక్కోకుండా ఆమె చెప్పినపాట రెండవరోజుకే వచ్చిందన్న గర్వంతో ఆవిడ చూస్తోందో లేదోనని ఆవిడవంక చూస్తూ, ఆవిడ చెప్పినపాట పాడుతున్నాం. మా ఖర్మకాలి మా నాన్నగారు ఆ రోజు ఊళ్లో లేరు. అప్పటికి మా అమ్మ మాకు రెండుసార్లు వార్నింగు ఇవ్వటం అయింది. అప్పటికీ మేము వినకుండా 'శ్రీ రఘువర సుగుణాలయా, రామా సరసిజలోచనా, విలోచన ...వేగమె తెలుసుకో త్యాగ..." అంటూ పాట సాగించాం. పాట సాంతం పాడకమునుపే, మా అమ్మ ఎంతసేపటికీ ముఖం కడుక్కోపోవటం చూసి, విసుగుతో మూలనున్న చీపురుకట్ట తీసుకుని, 'వేగమె తెలుసు'కున్నారా 'లేదా, తెలుసుకున్నారా' అని అదేపనిగా మా ఇద్దరి వీపులమీదా వుతకటం మొదలుపెట్టింది. "బాబోయి కొట్టకే తెలుసుకున్నామే" అని ఏడుస్తూ ప్రక్క ఇంటివారికోడలు చూస్తుందేమో అన్న భయంతో లోపలికి పరిగెత్తాం. మెల్లిగా కాసేపు ఏడ్చి కళ్లు తుడుచుకొని వచ్చి ముఖం కడుక్కున్నాం. ఇది అంతా ఆవిడ చూస్తూనే వుంది. ఆరోజునుండి పాటలపిచ్చి మాకు తగ్గిపోయింది. ★

డబ్బులు ఎన్నివున్నాయో చూద్దామని పెట్టెతీసి లెక్కపెట్టాను. అంతాకలిపి రెండురూపాయిల పావలావుంది. అరే! ఇంకోముప్పావులా తక్కువయిందే! ఏంచేయటానికీతోచక విచారిస్తూ కూర్చున్నాను. ఇంతలో నాన్నగారొచ్చి పెన్నడిగితే? ... నాగుండె దడదడలాడుతోంది.

ఇంతలో "అలావున్నావేరా ?" అంటూ అమ్మ కాఫీకప్పు తెచ్చి డ్రాయరుమీద పెట్టింది. వణకుతున్న చేత్తోటి కాఫీతాగి "ఏమీ లేదని" సమాధానం చెప్పి తప్పించుకున్నాను. నాకు పెన్నునుగురించి ఆలోచనలే ఎక్కువఅయినాయి.

ఇంతలో నాన్నాగారువచ్చారు. నాకుభయంవేసింది. మూలకూచుని చదువు కుంటున్నట్టు నటించా. నాన్నగారు కాఫీతాగుతూ "వేణూ! ఇలారా" అనిగట్టిగాపిలిచారు, పిల్లిలావణకుతూ వెళ్లిపక్కననుంచుని "ఏంనాన్నా" అన్నా. నాగుండె కొట్టుకుంటూనేవుంది పెన్నేదని అడుగుతారేమోనని. "ఒరేయ్" ఈమూడుగంటలబండీకి నీవుఏలూరు వెళ్లి, ఈరికార్డు నేనిచ్చానని కచ్చేరిలోవుండే రాజారావుకిచ్చి వెంటనే జనతాఎక్స్‌ప్రెస్‌లో వచ్చేయ్" అంటూరికార్డు కాగితాలు, రెండు రూపాయలనోటూ యిచ్చారు. నాముఖం నారింజకాయలమ్మే జంగిడంతయింది.

రైలుచార్జీలు ఒకరూపాయికంటే ఎక్కువ అవనేఅవవు. ఇంకారూపాయిమిగులుతుంది. దాంతోటిమన పెన్నుకొనెయ్యొచ్చు అనుకుని సంతోషంతో స్టేషనుకు బయలుదేరాను నాన్నగారిని మెచ్చుకుంటూ. బుకింగు ఆఫీసులోకివెళ్లి దర్జాగా ఏలూరుకు అరటిక్కట్టుకొన్నాను.

ఏలూరు స్టేషన్లోదిగాను. అక్కడినుంచి కచేరీచాలా దూరముంది. జేబులోడబ్బులు చూచుకున్నా. ఓ! రూపాయన్నరవుంది దర్జాగా ఒకపావులా సైకిలురిక్షావాడికి పారేసి కచేరీకి రిక్షామీదవెళ్లాను. కోర్టులోపనిచూచుకొని మళ్ళీస్టేషనుకువద్దామని నడుస్తున్నాను. తస్సాదియ్యా! ఎంతదూరమో! కాళ్లు పడిపోయాయి ఇందాక సైకిలురిక్షామీద వెళ్లానుకనుక ఎంతదూరమో సరిగా తెలియదు. చచ్చీచెడీ స్టేషనుకు చేరుకున్నాను. అప్పుడేజనతా ఎక్స్‌ప్రెస్‌వచ్చి స్టేషనులోవుంది. ఖంగారుగా అర్ధరూపాయిచ్చిటిక్కెట్టుకొని రైల్లోపడ్డాను.

మావూరు చేరుకున్నాను. జేబులో చాలాచిల్లరడబ్బులు వున్నాయి లెక్కపెట్టా. సరిగ్గా ముప్పావులావుంది. పెన్నుకుసరిగ్గా సరిపోతుంది; కాసీకూడా ఎక్కువలేదు. పోనీలే, పెన్నుకొంటే యింట్లోనూ స్కూల్లోనూ దెబ్బలు తప్పుతాయికదా అనుకున్నాను. చకచకానడిచి ఇంటికిచేరాను. నాన్నారితో వెళ్లినపనయిందని చెప్పాను. . నాగదిలోకివెళ్లి పెట్టితీసి, డబ్బులుతీసి పెద్దబజారుకు పరిగెత్తాను. నాకుకావలసిన ఆలాటిపెన్ను లేదు నిరాశతో వెనక్కుతిరిగి వస్తుంటే ఒకపెద్దషాపులో మెరుస్తూకనిపించింది, నేననుకున్నపెన్ను. కొట్లోకిజొరబడి మూడురూపాయలూ వాడికిచ్చి పెన్నుతీసికొని ఇంటికిచేరాను నాన్నారిచేతదెబ్బలు తప్పుతున్నాయని గర్వపడుతూ.

ఇంటికెళ్లి భోజనంచేసి, నాగదిలోకివెళ్ళి కొత్తపెన్నుతో సైన్సునోట్సురాయబోతున్నాను ఇంతలో మాఅమ్మవచ్చి "ఇదిగోరా నీపెన్ను! మధ్యాహ్నం మీనాన్న ఆఫీసుకు తీసుకొనివెళ్లారు. ఇప్పుడే తెచ్చారు. రాసుకో అంటూ పెన్ను డ్రాయరుమీదపెట్టి వెళ్లిపోయింది.

నాతల దిమ్మెక్కిపోయింది. నాపెన్ను పోలేదన్నమాట! జాగ్రత్తగా దాచుకున్న డబ్బులతోటి, కష్టపడి సంపాయించిన డబ్బులతోటీ కొన్న "కొత్తపెన్ను" దండగేఅని తెలిసి, ఏంచెయటానికి తోచక విచారిస్తూ అప్పుడంలా ముఖం పెట్టేశాను. ★




సకల దంత వ్యాధులకు

కోతిమార్కు
నల్ల పండ్లపొడి

ప్రతిచోట దొరకును.

నోగి అండ్ కో
87 చైనాబజార్‌రోడ్, మద్రాసు-1

బెజవాడ సాకిస్టులు. ట్రేడ్ ప్రమోటింగు కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 50 గాంధీనగరం.

కాంచన ద్వీపం
వెల 1-8-0
పోస్టుఖర్చులు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.